www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

ఆదివారం 30, మార్చి 2025 పేజీలు: 04



# గ్రామీణ రహదారులకు అత్యవసర నిర్వహణ నిధులు మంజూరు

- ముఖ్యమంత్రితో పాటు మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 29:

గ్రామీణ రహదారులకు అత్యవసర నిర్వహణ చేపట్టేందుకు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలిపారు. హైబ్రిడ్ ఆన్యూయిటి మోడల్ పథకం ద్వారా ఆర్అండ్‌బి, పంచాయితీ రాజ్ శాఖల సమన్వయంతో అత్యవసర పనులు చేపట్టేందుకు రూ.11.44 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఖిల్లా గణపురం మండల కేంద్రం నుంచి మహమ్మద్ హుస్సేన్ పల్లికి రూ.కోటి, వెల్టూర్ జాతీయ రహదారి నుంచి గట్ల ఖానాపూర్, సోలిపురం వరకు రూ.2.51 కోట్లు, గోపాల్పేట పిడబ్ల్యూడి రోడ్డు నుంచి జెడ్పి రోడ్డు పోలికే పహాడ్ వరకు రూ.1.51 కోట్లు, చిట్యాల నుంచి చిట్యాల తండా వరకు రూ.92 లక్షలు రేవల్లి మండలంలోని నాగపూర్ లూప్ రోడ్ నుంచి నాగపూర్ వరకు 1.50 కోట్లు, గణపురం ఆర్అండ్‌బి రోడ్డు నుంచి సోలిపూర్, ఉప్పరపల్లి, సూరాయపల్లి, జగ్గయ్యపల్లి, సుంకరాంపల్లి, కందూర్ వరకు రూ.1.50 కోట్లు, గణపురం నుంచి సూరాయపల్లి బ్రాంచ్ రోడ్డు వరకు రూ.80 లక్షలు, వనపర్తి నుంచి పెబ్బేరు రోడ్డుకు రూ.70 లక్షలు, గోపాల్పేట నాగర్ కర్నూల్ మిగతా 2లో..





# గ్రామాల అభివృద్ధికి తొలి అడుగు

- కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పనుల్లో ముందుకు దూసుకుపోతుంది
- సిఎస్ఆర్ నిధులు వెచ్చించి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి
- మంత్రి సీతక్క

ములుగు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)-మార్చి 29:

పట్టణ ప్రాంతాలలోని కార్పొరేట్ సంస్థల యజమానులు తమ సిఎస్ఆర్ నిధులతో గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ముందుకు రావడం శుభ పరిణయం, ఆయా కంపెనీల అధికారులు మొదటి అడుగు వేశారని రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో నిర్మాణ్ ఆర్గనైజేషన్, ఓపెన్ టెక్స్ కార్పొరేట్ సంస్థ వారి నిధుల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్లు మహేందర్ జి.సంపత్ రావులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. కార్పొరేట్ సంస్థల అధికారులు మారుమూల గిరిజన గ్రామాలను దత్తత తీసుకోవడం హర్షించదగ్గ విషయమని, జిల్లాలోని ఏడు గ్రామాలను నాలుగు నెలల క్రితం దత్తత తీసుకొని గ్రామ సభలలో మిగతా 2లో..

# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే యశస్వినీ, నియోజకవర్గ ఇన్చార్జ్ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి



పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)-మార్చి 29:

రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పాలకుర్తి నియోజకవర్గం, పెద్దవంగర మండలంలోని, పోచారం గ్రామంలో భూమి పూజ చేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సి రెడ్డి. పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు న్యాయమైన గృహావకాశం కల్పించడమే ఇందిరమ్మ ఇళ్ల ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశమని, ముఖ్యమంత్రి దృష్టిలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల శ్రేయస్సు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని,పైలెట్ ప్రాజెక్టుగా మొదలైన ఈ కార్యక్రమం త్వరలో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించనుందని, ఇల్లు లేని పేదలకు భద్రతతో కూడిన నివాస స్థలం కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగవుతాయని, ప్రతి ఒక్కరి జీవితంలో ఇంటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఈ కార్యక్రమం ద్వారా లక్షలాది నిరుపేద కుటుంబాలకు ఆశ మిగతా 2లో..











# గ్రామాల అభివృద్ధికి తొలి అడుగు

(మొదటిపేజీ తరువాయి..)

ప్రజలు నిర్ణయించిన పనులను పూర్తి చేయడం చెప్పుకోదగ్గ విషయమై అన్నారు. జగ్గన్నపేట గ్రామంలో విద్యార్థినీ విద్యార్థులకు మరుగుదొడ్లు నిర్మించడంతో పాటు ఆట వస్తువులను అందజేశారని, సోలార్ లైట్లు ఏర్పాటు చేయడం ఆర్ ఓ ఆర్ ద్వారా మంచినీటిని అందించనున్నారని అన్నారు. ఇదే తరహాలో ఎల్బీనగర్ గ్రామ ప్రజలు కోరిక మేరకు ఆటో, సైకిళ్లు గేదెలను అందించారని వివరించారు. కార్పొరేట్ సంస్థల యజమానులు గ్రామీణ ప్రాంతాలను మరో మూడు సంవత్సరాలు దత్తత తీసుకున్న పక్షంలో గ్రామీణ ప్రాంతాలు పట్టణ ప్రాంతాలుగా మారిపోయే అవకాశం ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుండగా మరోవైపు కార్పొరేట్ సంస్థలు సిఎస్ఆర్ నిధులు వెచ్చిస్తూ కార్యక్రమం చేపట్టడం చెప్పుకోదగ్గ విషయమన్నారు. సి ఎస్ ఆర్ నిధులు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.



కోటి 25 లక్షల నిధులతో 5 గ్రామాల్లో ఓపెన్ టెక్స్ట్ కార్పొరేట్ సంస్థ వారి నిధుల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు..

జగ్గన్నపేట గ్రామం ఆశ్రమ పాఠశాల

1.6 కొత్త టాయిలెట్ల నిర్మాణం

2.వంటగది కోసం కొత్త పైకప్పు

3.ప్రిన్సిపాల్/ అడ్మినిస్ట్రేషన్ రూమ్ ఫ్లోరింగ్

4.10 మంది మల్లయోధుల కోసం రెజ్లింగ్ పరికరాలు %�డ% న్యూట్రిషన్ కిట్‌లు

5.సౌర కాంతి వ్యవస్థ

జగన్నపేట్ గ్రామం

1.పైప్‌లైన్‌తో కూడిన బోర్‌వెల్

పులిగుండం

1.కొత్త యూనిట్ ఇన్‌స్టాలేషన్

2.పాఠశాల భవనం మరమ్మత్తు

3.టాయిలెట్ మరమ్మత్తు

చిన్న గుంటూరుపల్లి యూనిట్ మరమ్మత్తు

ఎల్బినగర్

1.జీవనోపాధి కిట్లు-పాల డబ్బాలతో 10 గేదెలు

2.2 ఆటోలు

3.6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు 10 సైకిళ్లు

4.80 మంది మహిళలకు పోషకాహార కిట్లు

5.పైప్‌లైన్‌తో కూడిన బోర్‌వెల్

చంద్రు తండా..

1.అంగన్‌వాడీ భవనం

2.వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేయడానికి షెడ్/గోడౌన్

3.జీవనోపాధి కిట్లు-పాల డబ్బాలతో గేదెలు

4.95మంది మహిళలకు పోషకాహార కిట్లు

కొడిశాలకుంట

1.పాఠశాల మరమ్మతు మరియు కాంపౌండ్ గోడ

2.జుటార్ తుగ్మయౌ

3.62 మంది మహిళలకు పోషకాహార కిట్లు.

అనంతరం ములుగు మండలంలోని ఇంచెంచెరువు పల్లెలో సర్వీస్ నౌ సంస్థ ద్వారా 25లక్షల 50వేలతో గిరిజన గ్రామ దత్తత అభివృద్ధి కార్యక్రమపనులను మంత్రి సీతక్క, నిర్మాణ్ ఆర్గనైజేషన్, మయూర్ పట్నాల, సర్వీస్ నౌ సంస్థ ప్రతినిధులు విద్యానంద, స్నేహలత, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి.సంపత్‌రావులతో కలసి ప్రారంభించారు.

సాధారణ జోక్యం

1.బోర్‌వెల్

2.వాటర్ ట్యాంక్

3.15 సోలార్ వీధి దీపాలు

జీవనోపాధి మద్దతు

1.9 జీవనోపాధి కిట్లు (గేదెలు)

2.పాల డబ్బాలు

3.గ్రామ పంచాయితీ నిర్వహించే వ్యవసాయ సాధనాలు,

వీటితో సహా స్ప్రేయింగ్ పంపులు, విత్తనాలు, చేతి కలుపు తీసేవారు, టార్పాలిన్ షీట్లు, అత్యవసర ఛార్జింగ్ లైట్లు, పురుగుమందుల కోసం తైవాన్ స్ప్రేయర్లు, న్యూట్రిషన్ సపోర్ట్, 1,139 మంది మహిళలకు పోషకాహార కిట్లు. ఈ కార్యక్రమంలో ఓపెన్ టెక్స్ట్ ఇండియా వైస్ ప్రెసిడెంట్-ఇంజనీరింగ్, సైట్ లీడర్, సైట్ సంగీత యనమంద్ర, వ్యవస్థాపకులు గ్లోబల్ సీఈవ్, నిర్మాణ్ ఆర్గనైజేషన్, మయూర్ పట్నాల, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ రహదారులకు అత్యవసర నిర్వహణ నిధులు మంజూరు

(మొదటిపేజీ తరువాయి..)

వయా పోలికేపాడు రోడ్డుకు 70 లక్షలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. నిధులకు ఆమోదం తెలిపిన సీఎం రేవంత్ రెడ్డికి, నిధుల కృషికి పాల్పడిన మంత్రులు సీతక్క, దామోదర రాజనరసింహ, కోమటి రెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



(మొదటిపేజీ తరువాయి..)

కలుగుతోందని, ఇది కేవలం నిర్మాణ కార్యక్రమం మాత్రమే కాదు, అది సామాజిక న్యాయం, సమానత్వానికి ప్రతీకని అన్నారు. ఇంచార్జ్ ఝాన్సిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ఈ కార్యక్రమం సంచలనాత్మక నిర్ణయమని, గ్రామీణ ప్రాంతాల్లో ఆధునిక వసతులతో కూడిన గృహ నిర్మాణానికి బలమైన పునాది వేస్తుందని, ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు

### -ఏఎస్ఐ చంద్రశేఖర్ గౌడ్ దంపతులకు ఎస్పీ ఘన సన్మానం



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సుదీర్ఘకాలం పోలీసు వ్యవస్థకు సేవలందించి పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ చంద్రశేఖర్ గౌడ్ ని కుటుంబ సమేతంగా జిల్లా పోలీసు కార్యాలయానికి ఆహ్వా నించి కుటుంబ సభ్యుల సమక్షంలో చంద్రశేఖర్ గౌడ్ దంపతులకు ఎస్పీ పూలమాల శాలువాతో సత్కరించి బహుమతి ప్రధానం చేసి అభినందించారు. ఎలాంటి రీమార్కులు లేకుండా సర్వీసును పూర్తి చేసి పదవీ విరమణ పొందడం అభినంద నీయమని కొనియాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుటుంబానికి దూరంగా ఉంటూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు ప్రజలకు సేవలు అందించడం ఎంతో గర్వకారణం అన్నారు. పోలీసు వ్యవస్థకు చేసిన సేవలు మరువలేనివని, వనపర్తి జిల్లా ప్రశాంత వాతావరణంలో ఉండ దాని తనవంతు పాత్ర పోషించినందుకు అభినందనలు తెలియజేశారు. మీ అనుభవం సేవలు భవిష్యత్తు తరాలకు ఎంతో స్ఫూర్తివ ంతంగా నిలుస్తాయని పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సంతోషంగా జీవించాలని తెలియజేశారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో 1990వ సంవ త్సరంలో చంద్రశేఖర్ గౌడ్ పోలీ సు కానిస్టేబుల్ గా జిల్లా పోలీసు వ్యవస్థలోకి అడుగుపెట్టి దాదాపు 35 సంవత్సరాల పాటు పోలీసు వ్యవస్థకు సేవ లు అందించి శనివారం పదవి విరమణ పొం దారు. ముఖ్యంగా తన సర్వీసు మొత్తాన్ని ఎలాంటి రిమార్కులు లేకుండా పూర్తి చేసినందుకుగాను ప్రభుత్వం గుర్తించి సేవ, ఉత్తమ సేవా పథకాలతో గౌరవించింది. ఏఎస్సై, చంద్రశేఖర్ గౌడ్ ని చివరగా జిల్లా ఎస్పీతో పాటు సిబ్బంది కరతాల ధ్వనులతో అభినందనలు తెలియజేసి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ అదనపు ఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, కార్యాలయం ఏ ఓ, సునందన, వనపర్తి సీఐ, కృష్ణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, వనపర్తి రూరల్ ఎస్సై, జలంధర్ రెడ్డి , సిబ్బంది పాల్గొన్నారు.



## సినీ నిర్మాత రామ్ తాలూరిని కలిసిన జనసేన నాయకులు

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మిరియాల నాగేశ్వరరావు**

ఎర్రుపాలెం మండలం 28 మార్చ్ 2025న హైదరాబాదులోని జనసేన పార్టీ ఆఫీసులో ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు సినీ నిర్మాత రామ్ తాలూరి గారిని ఖమ్మం జిల్లా ఖమ్మం నివాసి మిరియాల రామకృష్ణ గారి ఆధ్వర్యంలో మధిర నియోజకవర్గ వివిధ స్థాయిలో ఉన్న నాయకులు కార్యకర్తలు కలవడం జరిగినది మధిర నియోజకవర్గ ఇన్చార్జి నియమించుట కొరకు చర్చలు జరిగినవి ఇట్టి విషయమై ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ రామ్ తాళ్లూరి గారు వారం పది రోజులలో జనసేన పార్టీ మధిర నియోజకవర్గ ఇన్చార్జిని నియమిస్తామని తెలిపినారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు జనసేన పార్టీ బోనకల్ మండల కోఆర్డినేటర్ తాళ్లూరి డేవిడ్ గారు జనసేన పార్టీ ముదిగొండ మండల కోఆర్డినేటర్ గారు భద్ర గారు భద్ర గారు చింతకాని మండల జనసేన పార్టీ మండల కోఆర్డినేటర్ హితేష్ గారు జనసేన పార్టీ ఎరుపాలెం మండల కోఆర్డినేటర్ మిరియాల నాగేశ్వరరావు జనసేన పార్టీ ఎరుపాలెం మండలం ప్రధాన కార్యదర్శి వేమా ఏడుకొండలు ఎర్రుపాలెం మండల జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులు పగడాల రామారావు గారు పెండ్లి తిరుపతిరావు గారు ధారావత్ భీమ్ గారు మొదలైన వివిధ స్థాయిలో ఉన్నటువంటి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**దేవరుప్పుల నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 29**

శనివారం మండలం లోని మాదాపూరం దుబ్బ తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు కిషన్ తల్లి లకావత్ దోర్జన్ అనారోగ్యంతో మరణించగా ఈ రోజు వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్,మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశ్,బిఆర్ఎస్ మండల,గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా ( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి) మార్చి 29**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణము పిట్లలకేరిలో జగ్గారెడ్డి ఆధ్వర్యంలో మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క ఇఫ్తార్ ఇందులో పాల్గొన్నటువంటి టీజీ ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తదితరులు పాల్గొనడం జరిగినది.

## గ్రామ ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు

### వికలాంగుల సంఘం అధ్యక్షులు ముసుకు శోభన్



**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 29**

పెద్దవంగర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలందరికీ ఈ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలందరికీ సకల శుభాలను జీవితాల్లో సుఖ శాంతులు తేవాలని, కష్టాలు, నష్టాలు తొలగి ఆనందమయ జీవితాలకు ఈ పండుగ నాంది కావాలని ఆకాంక్షిస్తూ 'షడ్రుచుల సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఉగాది.. తెలుగు లోగిళ్లలో నూతన సంవత్సర శోభను తెస్తూ, కొత్త లక్ష్యాలకు, కొత్త ఆలోచనలకు, ప్రతి ఒక్కరి ముందుకు సాగాలని కోరుతూ పెద్దవంగర వికలాంగుల సంఘం అధ్యక్షులు మీ ముక్కు శోభన్

## తెలుగుదేశం 43వ ఆవిర్భావ దినోత్సవం

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మిరియాల నాగేశ్వరరావు**





ఎర్రుపాలెం మండలం ఈరోజు అనగా 29 మార్చ్ 2025న తెలుగుదేశం స్థాపించి 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎర్రుపాలెం మండలంలోని తెలుగుదేశం పార్టీ ఆఫీసులో ఘనంగా వేడుకలు జరిగినాయి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పోలుచల్లి దోమందుల సామేలు గారు జమలాపురం శివకుమార్ గారు కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టినారు తదనంతరం ఎన్టీఆర్ జోహార్ అంటూ చంద్రబాబు నాయుడు జై అంటూ లోకేష్ జై అంటూ కూటమి ఎన్డీఏ కూటమి వర్ధిల్లాలంటూ నినాదాలు చేసినారు తెలుగుదేశం పార్టీ జెండాను దోమందుల సామేలు గారు ఎగురవేసినారు ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్ రెడ్డి గారు రాజా గారు దేవుడు నాగిరెడ్డి గారు లాలూ సాయిబుగారు మోహన్ రావు గారు తదితర వివిధ వివిధ గ్రామాల నుండి వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరైనారు

## ఘనంగా టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నేటి ఫోకస్ న్యూస్, మెట్టుగూడ:**



తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినో త్సవ వేడు కలు టిడిపి సీనియర్ నాయకులు మహేందర్ యాదవ్, తడక వినోద్ కుమార్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ నియోజకవర్గంలోని మెట్టుగూడ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలంగాణలో టిడిపి పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వినోద్, శివప్రసాద్ గోపాల్ శ్రీనివాస్ మల్లేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోనాపూర్‌లో ఇఫ్తార్ విందు



**ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా ( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి ) మార్చి 29**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణము కోనాపురం గ్రామము లో రంజాన్ పవిత్ర మాసం. ఇఫ్తార్ విందు కార్యక్రమంలో సోదరులతో గ్రామ పెద్దలతో పాల్గొనడం జరిగింది. ఈ యొక్క ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోవులారం సంగమేశ్వర్, పట్లోళ్ల మనోహర్, గొల్ల బీరయ్య, పడమటి శివకుమార్, చిరంజీ నాగేందర్, మంగలి రమేష్, నందీశ్వర్, గోవులారం మానేయ్య, మైనార్టీ సోదరులు మజీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీకాంతరావు సేవలు చిరస్మరణీయం

## -పదవీ విరమణ కార్యక్రమంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

జిల్లా కలెక్టరేట్ లో నాయబ్ తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తూ శనివారం పదవి విరమణ పొందిన భక్షీ శ్రీకాంత్ రావు సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం పొంది ప్రజాసేవ చేసే భాగ్యం అందరికీ దక్కదని, అలాంటి అవకాశాన్ని పొందిన ప్రభుత్వ ఉద్యోగులు నిబద్ధతతో ప్రజాసేవ చేయాలని అన్నారు.జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన పదవీ విరమణ కార్యక్రమానికి



జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో పాటు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య సహా శ్రీకాంతరావు కుటుంబ సభ్యులు, సన్నిహితులు, సహెూద్యోగులు హాజరై శ్రీకాంత్ రావు దంపతులను ఘనంగా సత్కరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం పొంది ప్రజాసేవ చేసే అదృష్టం అందరికి ఉండదని, ఆ అవకాశం దక్కిన వారు దాన్ని సద్వినియోగం చేసుకొని సేవ చేయాలని అన్నారు. ప్రస్తుతం ఉద్యోగ విరమణ పొందుతున్న శ్రీకాంత రావు తన ఉద్యోగాన్ని క్రమశిక్షణ, నిబద్ధత, అంకితభావంతో నిర్వర్తించారన్నారు.

శ్రీకాంత రావు నుండి వచ్చే ఫైల్ ఏదైనా తెలుగు భాషలో చాలా స్పష్టంగా ఉంటుందని, చాలా మంచి నైపుణ్యత, అనుభవం కలిగిన ఉద్యోగి అని కొనియాడారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అర్జీ ఇవ్వడానికి వచ్చే బాధితులతోనూ ఆయన ఎంతో మర్యాదపూర్వకంగా నడుచుకుంటారని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని చెప్పారు. పెండింగ్ ఫిర్యాదుల స్టేటస్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉంటారని చెప్పారు. ఇప్పుడు ఆయన ఉద్యోగ విరమణ పొందుతున్నారని చెప్పడం బాధగానే ఉందని అన్నారు. శ్రీకాంతరావు ఉద్యోగ విరమణ తర్వాత తన తదుపరి జీవితాన్ని ఆనందంగా గడపాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు. కార్యక్రమానికి విచ్చేసిన వారంతా శ్రీకాంత్ రావు విధుల్లో భాగంగా చేసిన ప్రజాసేవ గురించి కొనియాడారు.

కార్యక్రమంలో ఏవో భాను ప్రకాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ రావు సన్నిహితులు, పాత్రికేయులు, సహెూద్యోగులు, రెవెన్యూ ఉద్యోగులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ ఏర్పాట్లను పరిశీలించిన.. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, కాప్రా:

రంజాన్ పండుగ ఏర్పాట్లను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఈద్గాల వద్ద ఎటువంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాటు చేయిస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలిపారు. అలాగే జిహెచ్ఎంసి, వివిధ శాఖల సంబంధిత అధికారులతో మాట్లాడారు. రంజాన్ పండుగకు ఎలాంటి ఆటంకాలు కలవకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, మైనార్టీ నాయకులు బద్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



# భార్య డబ్బులు ఇవ్వలేదని భర్త ఆత్మహత్య

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 29

మద్యానికి బానిస అయ్యాడు తాగేందుకు డబ్బులు లేకపోవడంతో భార్యను అడిగాడు తను నిరాకరించడంతో డబ్బులు ఇవ్వలేదని భర్త ఉరివేసుకొని మృతి చెందాడు . ఈ సంఘటన మండల పరిధిలోని శనివారం చోటుచేసుకుంది . ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలోని కోరిపల్లి గ్రామానికి చెందిన రంగు రమేష్ గౌడ్ (35) డ్రైవర్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. తాగుడుకు బానిసై నిత్యం రోజు తాగుతూనే ఉండేవాడు.

ఈ క్రమంలో శనివారం ఉదయం తాగి వచ్చి ఇంకా తాగేందుకు భార్యను డబ్బులు ఇవ్వాలని కోరాడు. ఆమె డబ్బులు లేవని చెప్పడంతో ఇంట్లో భార్య పిల్లలను ఉంచి ఇంటి ముందు ఉన్న వరండంలోని రేకుల షెడ్యూల్లోని బొంగుకు ఉరివేసుకున్నాడు. తలుపులు తెరవాలని గట్టిగా అరవడంతో ఇరుగుపొరుగువారు వచ్చి చూడగా రమేష్ అప్పటికే మృతి చెందాడు. భార్య సర్వస్వతీ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.

# శ్రీ నలంద పాఠశాలలో ముందస్తుగా ఉగాది, రంజాన్ వేడుకలు



నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 29

శనివారం తొర్రూర్ పట్టణం లోని బీరప్ప నగర్ లో గల శ్రీ నలంద పాఠశాలలో ముందస్తుగా ఉగాది రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అలాగే ఉగాదికి ఉగాది పచ్చడిని రంజాన్ కు సేమియా తయారు చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్ మాట్లాడుతూ రంజాన్ ఉగాది పండుగలు ముందస్తుగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, ఉగాది యొక్క ప్రాముఖ్యతను అనగా యుగంఆది= యుగాది నుండి వచ్చిన పదమే ఉగాది అని, సోమకాసురుని నుండి వేదాలను విష్ణు రక్షించిన రోజు అని, ఆరు రుచుల కలయికతో అనారోగ్యాలను అంతం చేసేదే ఉగాది అని, ఈ ఆరు రుచుల ప్రాముఖ్యతను గురించి వివరించారు. అలాగే రంజాన్ పండుగ విశిష్టతను గురించి పేద సోదర సోదరీమణులకు దానం చేస్తారని వివరించారు.

ఒక్కో ఏడాదికి వచ్చే ఉగాదిని ఒక్కో పేరుతో పిలుస్తారని, ఈ ఏడాది అంటే క్రోధినామ సంవత్సరం నేటితో (మార్చి 29) ముగుస్తూ మార్చి 30 నుంచి శ్రీ విశ్వావసు నామ సంవత్సరముగా ప్రారంభం కానుందని అకాడమిక్ డీన్ డి యాకన్న తెలిపారు. ఉపవాసాలు, ప్రార్థనలు, దానధర్మాలతో నెలరోజుల పాటు నియమ నిష్టలతో గడిపిన ముస్లింలు సోదరులు రంజాన్ పర్వదినాన అత్యుత్సాహంతో వేడుక చేసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, పాఠశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, డిజిఎం చేతన్, ఏజీఎం పద్మాకర్, జెడిఎసి శివ కోటేశ్వరరావు, అకాడమిక్ డీన్ యాకన్న, ప్రైమరీ కోఆర్డినేటర్ అశ్విని, ప్రైమరీ ఇంచార్జ్ పుష్ప, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ శ్వేతా రెడ్డి, ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా రెబల్ రాజు జన్మదిన వేడుకలు

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:



దళిత నాయకుడు, దళితుల జాతి కోసం నిరంతరం శ్రమించే దళిత జాతి ఆణిముత్యం, రెబల్ రాజు జన్మదిన వేడుకలను నాచారం అంబేద్కర్ విగ్రహం వద్ద నాచారం అంబేద్కర్ విగ్రహ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, నర్సింగరావు, ఏర్పుల చిన్న, జంగం పరశురాం, హరి బాబు, బండారి రఘు, గణేష్, రాజు, గద్ద క్రాంతి, మేడల నందు గౌడ్ పాల్గొన్నారు.

# ఆర్టీసీ కంట్రోలర్ శేషి రెడ్డికి ఘన సన్మానం

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



వనపర్తి ఆర్టీసీ డిపోలో కంట్రోలర్ గా తలకంటి శేషి రెడ్డి విధులు నిర్వహిస్తూ శనివారం పదవి విరమణ పొందారు. పానగల్ మండలం బుచ్చిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన శేషరెడ్డి జిల్లా కేంద్రంలోని 26వ వార్డు టీచర్స్ కాలనీలో నివాసం ఉంటున్నారు. ఆర్టీసీలో 38 సంవత్సరాలుగా వివిధ హెూదాల్లో పనిచేస్తూ ఆర్టీసీ ఉన్నతాధికారుల నుండి ప్రయాణికుల వరకు ప్రశంసలు పొందినట్లు కాలనీకి చెందిన యోగానంద రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శేషిరెడ్డి దేవిక దంపతులకు వారి నివాసంలో శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాలనీకి చెందిన రహీం షఫీ రఫీక్ కైరునిస మురళీకృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.